# Inauguration of International Conference on Contribution of Dravidian Literature to the Enrichment of Indian Languages and Culture at Dravidian University

తేది: 20.02.2020

ద్రావిడ విశ్వవిద్యాలయం తమిళ, తెలుగు, కన్నడం, మలయాళం, తుళు, ఆంగ్ల శాఖల ఆధ్వర్యంలో "భారతీయ సాహిత్య సంస్కృతులకు ద్రావిడ భాషలు చేసిన కృషి" అన్న అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం వర్శిటీ ఎమెనో భవనంలో ప్రారంభించారు. తమిళనాడులో గొప్ప పేరుపొంది ఆచార్య ఎన్.సుబ్బారెడ్డి గారి కుమారుడు ఎస్.రామలింగం వారు ఈ సదస్సుకు నిధులు సమకూర్చారు.

ఈ ప్రారంభ సదస్సుకు అధ్యక్షత వహించిన ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి మాట్లాడుతూ... మానవ అభివృద్ధికి, సామాజిక అభివృద్ధికి భాషలు, ద్రావిడ విశ్వవిద్యాలయం వంటి భాషా సంస్థలు చేయాల్సిన పనుల గురించి ఆయన వివరించారు. ఎంతో గొప్ప ఉద్దేశంతో ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రారంభమైందని, విశ్వవిద్యాలయ విశిష్టతను గురించి ఆయన సభకు వివరించారు. ద్రావిడ భాషల అభివృద్ధికి వర్శిటీలోని అన్ని విభాగాలు కృషి చేస్తోందన్నారు.

సాహిత్య అకాడమి విశ్రాంత అధికారి డా.ఏ.ఎస్.ఇలంగోవన్ ఆంగ్ల భాషలో ఉండే ద్రావిడ పదం గురించి ఆయన వివరించారు.

బెనారస్ విశ్వవిద్యాలయ ఆచార్యులు బూదాటి వెంకటేశ్వర్లు తెలుగు భాషా శాస్త్రీయ స్థానం పొందడానికి చేసిన కృషి గురించి వివరించారు.

కర్ణాటక నుంచి విచ్చేసిన రచయిత ఆచార్య చంద్రశేఖర్ నంగలి వారు జానపద సంస్కృతి, సామాజిక అభివృద్ధికి గురించి చేస్తున్న సేవలను వివరించారు.

తెలుగు భాషా గొప్ప సాహిత్యవేత్త ఆచార్య మధురాంతకం నరేంద్ర రాజకీయ శక్తి కన్నా ఎంతో బలమైన ఒక శక్తి కేంద్ర సాహిత్యం అని తన భాషలో వివరించారు.

ఈ సదస్సులో భాగంలో ద్రావిడ భాషలకు సంబంధించిన 5 పుస్తకాలు, సిడిలను సదస్సుకు హాజరైన వక్తలు ఆవిష్కరించారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ ప్రారంభ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య డి.శ్రీనివాసకుమార్, వర్శిటీ భాషా శాఖల డీన్ ఆచార్య ఎన్.సుశీల, వర్శిటీ తెలుగు, తమిళ, కన్నడ, ఆంగ్ల, మలయాళ, తుళు విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




